# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీఓస్‌కాలనీలోని వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం తో ఆదివారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, నవజీవన్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నమ్మకంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు, వేముల జైపాల్‌రెడ్డి, శ్రీధర్‌రావు, కామేష్, సుధీర్, చిన్నయాదవ్, భార్గవ్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మహేష్ యాదవ్ సేవలు ఆదర్శనీయం

## • దానం నాగేందర్ • నేను బ్రతికున్నంత కాలం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తా - మహేష్ యాదవ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిరుపేదలకు సేవ చేయాలనే సంకల్పంతో గత 21 సంవత్సరాలుగా నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహేష్ యాదవ్ ఎంతో మందికి ఆదర్శమని ఖైరతబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శివలాల్ యాదవ్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహేష్యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఖైరతాబాద్ లైబ్రరి చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిరుపేదలకు, వృద్ధులకు, పుట్పాత్పై పడుకునే వారికి ఉచితంగా 500 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ మహేష్యాదవ్ తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఉచితంగా స్కూల్ బ్యాగులు, డ్రెస్లు, వాటర్ క్యాంపులతో

మిగతా 2లో



# ఆరోగ్యశ్రీ పోస్టర్ ఆవిష్కరణ

## విడుదల చేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పథకాలతో మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఎన్.బి.టి నగర్ ,బంజారాహిల్స్ లో ఎమ్మెల్యే దానం నాగేందర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి . విజయ రెడ్డి ,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిలతో కలిసి ఆరు గ్యారెంటీల పథకాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము మరియు ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయల పోస్టర్ ను వారితో కలిసి ఆవిష్కరించారు .అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ... మిగిలిన నాలుగు గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు వంద రోజుల్లో ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత బస్సు సౌకర్యంతో నగరంలో ఆటో డ్రైవర్ల ఉపాధి ప్రమాదంలో పడిందని అన్నారు. ప్రభుత్వం వీరికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్పొరేటర్ గుర్తు చేశారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

## బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: బీజేపీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ఓటు వేసిన ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకుంటామని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. ఆదివారం మన్సూరాబాద్ శ్రీ రామ్ నగర్ కాలనీ, కార్పొరేటర్ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి డివిజన్ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో, శక్తి కేంద్ర ఇన్చార్జులతో కలిసి వారు రివ్యూ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు బీజేపీకి వచ్చాయని, కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను తెలుసుకొని కార్పొరేటర్ దృష్టికి తీసుకురావాలని వారిని కోరారు. జీహెచ్ ఎంసీ యంత్రాంగాన్ని బీఆర్ఎస్ పార్టీ గుప్పిట్లో పెట్టుకొని అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గానికి సంబంధం లేని బయటి వ్యక్తులతో దొంగ ఓట్లను తయారు చేశారని ఆరోపించారు. ఆ విషయం పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మళ్లీ రాబోయే రోజుల్లో తప్పొప్పులు జరగకుండా సమర్థవంతంగా ఎన్నికల్లో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డవారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు పాల్గొన్నారు.

# ఘనంగా కెన్నడి గ్లోబల్ స్కూల్ 19వ వార్షికోత్సవ వేడుకలు








నిజాంపేట్ మేజర్ న్యూస్ : కెన్నడి గ్లోబల్ స్కూల్ లో శనివారం సాయంత్రం ఘనంగా 19 వార్షికోత్సవ వేడుకల్లో నిర్వహించారు. ఈ వేడుకల్లో స్కూల్ చైర్మన్ ఎస్ జమలా రెడ్డి, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం సుబ్బారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ బి సుధాకరరావు, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి భట్ లు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత లేదా కుటుంబ ప్రయోజనాల కంటే సామూహిక శ్రేయస్సుకు ప్రాధాన్యతను ఇచ్చే ఆలోచన దృఎక్పథాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలన్నారు. సమస్యలను చూసి భయపడక పరిశీలించి పరిష్కరించుకునే సామర్థ్యాన్ని ఏర్పరుస్తూ ఒకే భూమి ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు దిశగా పిల్లలను తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు తల్లిదండ్రులు కూడా కొంత సమయాన్ని వారి పిల్లల కోసం కేటాయిస్తూ, వారి మనోభావాలను గ్రహించాలని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి వాత్సల్య పూర్వక వాతావరణాన్ని కల్పిస్తూ విద్యార్థి ప్రగతికి తోడ్పడాలన్నారు. తదనంతరం ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు విలువైన బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వసుదైవ కుటుంబకం అనే భావనతో సాగిన సాంస్కృఎతిక కార్యక్రమాలు చూపులను ఆకట్టుకున్నాయి.

# మహేష్ యాదవ్ సేవలు ఆదర్శనీయం

**మొదటి పేజి తరువాయి :** పాటు దుప్పట్ల పంపిణీ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను గత 21 సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహించడం ఎంతో గొప్పవిషయమన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృఎద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. 6వ సారి ఎమ్మెల్యేగా ఖైరతాబాద్ ప్రాంత ప్రజలు నన్ను ఎన్నుకున్నందుకు వారికి అన్ని వేళలా అందుబా టులో ఉంటానన్నారు. ఈ సందర్భంగా మహేష్యాదవ్ మాట్లాడుతూ మా తండ్రి జ్ఞాపకార్థం ప్రారంభించిన సేవా కార్యక్రమాలు తాను బ్రతికున్నంత వరకు కొనసాగిస్తానని, తనకున్న దాంట్లో ఎంతో కొంత పేద వారికి సాయం చేయడంలో ఉన్న సంతృఎప్తి మరెందులో దొరకదన్నారు. 21 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నోటువుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ క్యాంపులు, నిరుపేదలు ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలకు ఆర్థికసాయం వంటి సేవా కార్యక్రమాలు చేయడం తనకెంతో సంతృఎప్తినిస్తుందన్నారు. ఖైరతాబాద్ మహాగణపతి ఆశీస్సులతో నిరంతరంగా ఈ కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వాసవి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటుచేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో సంగీతా శ్రీనివా స్యాదవ్, వెంగళ్రావు, చందు, నాగేష్ నవీన్ యాదవ్, కె.రాజు, మేఘన, రమాదేవి, తిరుమలేష్ నాయుడులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభకాంక్షలు


## తెలిపిన తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సి.ఎం. రేవంత్‌రెడ్డి నివాసానికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్‌వెళ్ళి మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో నియంత ముఖ్యమంత్రి కె.సి.ఆర్. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపట్ల ఏనాడు స్పందించిన దాఖలాలు లేవని,తాను చెప్పిందే వేదమంటూ నియంతృత్వంగా వ్యవహరించేవారని ఆయన అన్నారు. అన్ని రంగాల ప్రజలను ప్రభుత్వ ఉద్యోగులను కల్వకుంట్ల కుటుంబం దూరంగా ఉంచారని,కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ప్రజలను,ప్రభుత్వ ఉద్యోగులను ఏప్పటికప్పుడు కలుసుకుంటూ వారి సమస్యలను వింటూ నిజమైన ప్రజా ప్రభుత్వమని నిరూపిస్తున్నారని ఆయన



చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టినటువంటి గ్రామ పరిపాలన వ్యవస్థను పునర్ నిర్మాణం చేయడానికి గ్రామ రెవెన్యూ అధికారులతో ఒక ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటుచేసి,పునర్ వైభవానికి నాందీ పలుకుతారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వి.ఆర్.ఓ. వ్యవస్థ రద్దుఅయినప్పటినుంచి ఇప్పటివరకు అన్యాక్రాంతమై కబ్జాలకు గురిఅయిన ప్రభుత్వ భూముల వివరాలన్ని నూతన సి.ఎం. రేవంత్‌రెడ్డిగారికి అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచిత విధానంతో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దుచేసి, ప్రజలకు ఆనేక ఇబ్బందులను గురిచేయడం జరిగిందని, దరిద్రమైన ధరణి వెబ్‌సైట్‌ద్వారా ఖరీదైన భూముల వివరాలన్ని అన్యాక్రాంతం చేశారని ఆయన సి.ఎం.రే వంత్‌రెడ్డికి వివరించారు. సి.ఎం. రేవంత్‌రెడ్డిని కల్సి శుభకాంక్షలు తెలిపిన వారిలో అడిషనల్ సెక్రెటరి జనరల్ పల్లెపాటి నరేష్,వైస్ చైర్మన్ సర్వేశ్,చింతల మురళి,ప్రతిభ, రాజమల్లు, శ్రీరామ రమేష్,మాతృ నాయక్,నరసింహరెడ్డి, మహేష్, మేకల రమేష్, సుదర్శన్,రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మదిలో మ్రోగిన కవిత్వవీణ



మదిలో వీణలు మ్రోగే-కవిత్వం పుస్తకం 116పేజీలు.డాక్టర్ చింతపట్ల వెంకటరమణాచారి రచన ఇది.వీరికి మౌనయోగి అనే కలంపేరు కూడా ఉంది. కరోనా,అనాధలు,రైతులు, దివ్యాంగులు, ధూమపాన దురలవాటు, స్త్రీ చైతన్యం, భక్తి, గురుప్రశస్తి, యువశక్తి, అమ్మ, నాన్న,పండుగలు ,మహనీయుల సంస్మరణ ,దేశభక్తి,ప్రేమ..తదితర అంశాలపై మంచి కవిత్వం రాసారు.సంస్కృతి పరిరక్షణ సేవాసమితిని వీరు స్థాపించి కళాసాహితీసేవ చేస్తున్నారు.కొత్త ఆలోచనలు,ఆశలు ఉండాలని కవి మౌనయోగి కోరుతున్నారు.స్వార్థం ఎరుగని అమ్మప్రేమ ప్రేమకు ప్రతిరూపం అమ్మ-అని కవి రాసాడు.సత్యమేవ జయతే అన్న గాంధీనినాదాన్ని కవి ఓ కవితలో వివరించారు.నాన్న నమ్మకానికి మారుపేరు అని మౌనయోగి పేర్కొన్నారు.సెల్ తో జరిగే చెడును ఆయన కవిత్వీకరించాడు.ఫోటోలు అందమైన తీపి గుర్తులని కవి పేర్కొనడం బావుంది.తెలుగు భాష వెలుగు భాష అని కవి పేర్కొనడం బావుంది.కవి మదిలో మ్రోగిన వీణలే ఈ కవిత్వం!

**ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి ఛ10 లక్షలకు పెంవు (చేయూత), మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాలను (మహాలక్ష్మి) ఖైరతాబాద్ నియోజకవర్గం బంజారాహిల్స్ డివిజన్ ఖైరతబాద్ శాసన సభ్యులు దానం నాగేందర్ తో కలిసి ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్ తీసుకొన్న మేయర్ మరియు ఇతర మహిళ సభ్యుల తో కలిసి ప్రయాణం చేశారు.



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : మహాలక్ష్మి పథకము ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము ద్వారా ఉచిత టికెట్ తీసుకుని మరియు చేయూత పథకము ద్వారా ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలు వరకు పెంచిన పోస్టర్ను ఎన్ బి టి నగర్ బంజారాహిల్స్ లో ప్రారంభించి , ఆరోగ్యశ్రీ పోస్టర్ను విడుదల చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి, కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్. కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే తో పాటు జిహెచ్ఎంసి మేయర్ ఇతర మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో ఆదివారం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 13వ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హన్మంత్ రెడ్డిని ఆలయ కామిటి సభ్యులు సత్కరించడం జరిగింది.

# 13 రోజుల పాటు సేవా డేస్ నిర్వహిస్తున్నాం

## తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షుడు వంశీ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: జన్మ భూమి కోసం ఏదైనా చేయాలనే తపన తోనే తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఏర్పాటు చేశామని టీటీఏ అధ్యక్షుడు వంశీ రెడ్డి అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తమ సంస్థ ఆధ్వర్యంలో చేయబోయే సేవా డేస్ కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా వంశీ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ 35 రాష్ట్రాల్లో విస్తరించి ఉందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విదేశాల్లో ఉంటున్న వారికి సేవ చేసేందుకు తమది గుర్తింపు పొందిన సంస్థ అని అన్నారు.డిసెంబర్ 11 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నెలలో 13 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ నుంచి తామంతా అమెరికా వెళ్లి ఎంతో కొంత సంపాదించి ఎంతో మంది దాతల సహకారం తో జన్మభూమి కోసం పని చేస్తున్నామని అన్నారు.కరోనా సమయం లో కూడా పెద్ద ఎత్తున రెమెడీసివర్ ఇంజెక్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు సైతం అందిస్తున్నామని తెలిపారు. 15 వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు అందించమని తెలిపారు.. తమ అసోసియేషన్ ద్వారా సహాయం అవసరమైన వారందరికీ సేవలు అందిస్తామని అన్నారు. అసోసియేషన్ కో ఆర్డినేటర్ వెంకన్నగారి సురేష్ రెడ్డి, దుర్గా ప్రసాద్, ప్రసాద్ కునారావు, నర్సింహ పెరుక, హెల్త్ అండ్ వెల్నెస్ అడ్వైజర్ దూధిపాల జ్యోతి రెడ్డి, నవీన్ రెడ్డి, కవితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 11 వ తారీకున హైదరాబాద్ లో ని మాసబ్యాంక్ లో రెడ్ క్రాస్ గౌట్ స్కూల్ లో (స్పాన్సర్షిప్ నరసింహ పేరుక,స్రవంతి రామకృష్ణ అవలూర్ )నిర్వహి ంచే మెడికల్ క్యాంపు తో తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ సేవాడేస్ కార్యక్రమాన్ని అంకురార్పణ చేయనుంది .. ప్రతిరోజూ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని తెలంగాణ లోని వివిధ ప్రాంతాలలో నిర్వహించనున్నట్లు ..తెలిపారు ..12వ తేదీన టి – హబ్ లో టెక్నాలజీ పై అవగాహనా కార్యక్రమం(స్పాన్సర్షిప్ వంశిరెడ్డి కంచరకుంట్ల )13వ తేదీన నూతనంగా నిర్మించిన దేవాలయాన్ని నల్గొండ జిల్లా దేవరకొండ లో ఓపెనింగ్ చేయనున్నారు. 14వ నూతనంగా నిర్మించిన డిజిటల్ లైబ్రరీ ని బోనగిరి జిల్లా చౌటుప్పల్ లో ప్రారంభించనున్నారు (స్పాన్సర్షిప్మ యూర్ బండారు 15వ తేదీన దివ్యంగులకు ట్రై సైకిల్ డిస్ట్రిబ్యూషన్ సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో చేయనున్నారు (స్పాన్సర్షిప్వెంకన్న గారి సురేష్ రెడ్డి ,విజేందర్ బస ) ,16 వ తేదీన నక్లెస్ రోడ్ లో 5 రన్ హెల్త్ పై అవగాహనా కోసం నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడిచారు.

# కూకట్‌పల్లి కౌండిన్య సేవాసమితి ఆధ్వర్యంలో ఘనగా కార్తీక వనభోజనాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ కౌండిన్య సేవాసమితి ఆధ్వర్యంలో వివేకానంద నగర్ లోని చితరమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనగా కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. నిజంగా పలువురు మాట్లాడుతూ గౌడకుల నాయకులు మాట్లాడుతు గౌడకులస్తులు ఐక్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాంధీ సుబ్బారావు గౌడ్, మురళి గౌడ్, చక్రపాణి గౌడ్, ఏకాంత్ గౌడ్, విష్ణుమూర్తి గౌడ్, యాదగిరి గౌడ్, విద్య కల్పన గౌడ్, కమిటీ సభ్యుల తో పాటు గౌడ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: శాసన సభ్యులు సుదీర్ రెడ్డి చేతుల మీదుగా డిసెంబర్ 16,17 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్లో 30 గంటల 30 నిమిషాల 30 సెకనుల పాటు నాన్ స్టాప్ గా నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలను విజయవంతం చేయాలని .. సుదీర్ రెడ్డి అన్నారు. హైదరాబాదు లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం శ్రీ శ్రీ కళావేదిక హైదరాబాద్ టీం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజికసేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి ఆధ్వర్యంలో డిసెంబర్ 16,17 తేదీల్లో తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్లో 30 గంటల 30 నిమిషాల 30 సెకనుల పాటు నాన్ స్టాప్ గా జరిగే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్ ను సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ సాహిత్య సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో , శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి

## విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃమారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, కష్టపడి ఇష్టంతో విద్యనభ్యసించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి సూచించారు. ముఖ్యంగా క్రీడల్లో రాణించి దేశం గర్వించే క్రీడాకారులుగా ఎదగాలన్నారు. క్రీడా దినోత్స వాన్ని పురస్కరించుకొని హయత్‌నగర్‌లోని పొదర్ ఇంటర్నేషనల్ పాఠశాల వారి ఆహ్వానం మేరకు మల్‌రెడ్డి రాంరెడ్డి పాఠశాలలో జరిగిన క్రీడా దినోత్సవం వేడు కల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత నిస్తుందని, అందుకోసం విద్యా ర్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి క్రీడా కారులుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పంజాల జైపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పాఠశాల ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పోస్టర్ని ఆవిష్కరించిన విజయ రెడ్డి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : బంజారాహిల్స్ లోనీ ఎన్ బి టి నగర్ లో మహాలక్ష్మి పథకము )ద్వారా మహిళలకు ఉచిత బస్సు లో ప్రయాణము చేసి ఉచిత టికెట్ తీసుకుని మరియు (చేయూత పథకము) ద్వారా ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలు వరకు పెంచిన పోస్టర్ను ఆవిష్కరించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి ఖైరతాబాద్ నియోజకవర్గ కార్పొరేటర్ మరియు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తొ పాటు జిహెచ్ఎంసి మేయర్ ఇతర మహిళలు తదితరులు పాల్గొన్నారు

**IN THE COURT OF THE HON'BLE VII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURY, AT: HYDERABAD**
O.S. No. 485 OF 2023
BETWEEN:
Smt.Chivukula Mani Naga Rajya Lakshmi, W/o.Late Chivukula Pandu Ranga Vithal, Aged: 53 years, Occ: Pvt. Employee, R/o.1-9-295/32/5, Flat No.203, Masjidlane, Street No.7, Vidyanagar, Hyderabad - 500044 ... Plaintiff
AND
1. The Commissioner GHMC, Abids, Hyderabad
2. The Commissioner GHMC, Uppal, Hyderabad
3. All Concerned ... Defendants
To,
All Concerned.
My client, Smt.Chivukula Mani Naga Rajya Lakshmi has filed the above suit seeking a declaration as legal heir of Late Sri. Ch. Krishna Murthy.
If any person(s) have any objection, they are hereby directed to appear in the above O.S. No. 485 of 2023, in person or through a duly authorized counsel, at 10:30 am on 02-01-2024, before the above court, failing which the matter will be decided in accordance with law.
"BY ORDER OF THE COURT"
**K. SRIDEVI,**
Advocate
#11 & 12, Shobha Pavani Arcade, Vidyanagar, Hyderabad-500 044.
Ph: 9949185000
Counsel for the Plaintiff

# అంగరంగ వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మలాక్ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1969 బ్యాచ్ 10 వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నారాయణగూడ లోని తాజ్మహల్ హోటల్లో వైభవంగా జరిగింది. ఆదివారం పూర్వ విద్యార్థులు సి.టి. పార్థసారథి, షడ్గుణ దీప్ కుమార్, సి.వి. లక్ష్మి, సి. నరసింహ రావు లు సమన్వయ కర్తలుగా గత జ్ఞాపకాలను స్మరించుకునేలా పూర్వ విద్యార్థులందరూ కలసి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబసభ్యులతో విచ్చేసి ఉల్లాసంగా, ఉత్సాహంగా , ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుంటూ, తాము చదువుకున్న రోజుల్లో తమ అనుబంధాలను గుర్తుచేసుకుంటూ చమర్చిన కళ్ళతో తన్మయత్వంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా పాఠశాలతో తమకున్న అనుభవాలను గుర్తుచేసుకుంటూ, తమ కుటుంబసభ్యుల నేపథ్యాలను, కష్టసుఖాలను పంచుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాలలో, వ్యాపారాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకున్నారు. వినోద క్రీడల్లో పాల్గొని బహుమతులను గెలుచుకొని, పాటలు పాడాతూ, తమ వయసు మరచి నృత్యాలు చేసారు. అనంతరం 70 ఏళ్ళ వయసు నిండిన 13 మంది పూర్వ విద్యార్థులకు పగిడి, ముత్యాల హారం, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. తమకు విద్యా బుద్ధులు నేర్పి ఇంతటి వారిని చేసిన గురువులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వీరశైవుల వనభోజనాలు



కాప్రా, మేజర్‌న్యూస్ : సామూహిక కార్యక్రమాల వల్ల మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే కాకుండా, మనలో ఐక్యతను పెంపొందించవచ్చని మఠం మహంతయ్య స్వామి అన్నారు. ఆదివారం కుషాయిగూడ వాసవి కన్యకా పరమేశ్వరి శివాలయంలో వీరశైవుల కార్తీక మాస వనభోజన సమారాధన భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మీర్పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ తోపాటు మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గుండారవు శ్రీనివాస్ రెడ్డి, గోల్లూరి అంజయ్య, కాసం మైపాల్ రెడ్డి, బండారి నీలం రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆగమ సలహా మండలి సభ్యులు (వీరశైవ ఆగమము)మఠం మాంతయ్య స్వామి వారి ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. శివాభిషేకం, అతిథి సత్కారం, ప్రవచనం, వనభోజన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ అధ్యక్షుడు బండే గౌడ, సమాజ సభ్యులు బాల్రాజ్, యావపురం విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య, జ్ఞానేశ్వర్, రవి, సిద్దేశ్వర్ భీమ్ శంకర్, శంభు లింగం, కత్తి శివానంద్, మాన్కరి శివ, మఠం శివా, తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మతోనే తెలంగాణ అభివృద్ధి : అజయ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ ఇచ్చిన మహనీయులు సోనియా గాంధీ.. ఆమెతోనే తెలంగాణ రాష్ట్రం అభివృఎద్ధి జరుగుతుందని ఎన్ఎస్ యుఐ నేషనల్ కోఆర్డినేటర్ అజయ్ కుమార్ అన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ ఎన్ఎస్ యు ఐ డివిజన్ ప్రెసిడెంట్ బి .దుర్గ ప్రసాద్ అధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు నేషనల్ కో ఆర్డినేటర్ అజయ్ హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాల్లో భాగంగా సోనియాగాంధీ జన్మించిన సందర్భంగా ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు సామ్, వైస్ - ప్రెసిడెంట్ దుర్గ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ నితిన్ , వికాస, కళ్యాణ్, రాజు పటేల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రతి కాలనీ, బస్తీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరావు కృాఎష్ణారావు అన్నారు. ఫతేనగర్ డివిజన్లోని భవాని నగర్లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండడం వల్ల ప్రజలందరికీ రక్షణ మార్గమని అన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తూము జగదీష్, తలారి రాము తదితరులు పాల్గొన్నారు

# విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం హైదరాబాద్ : త్రిమూర్తుల



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గౌరీశంకర్ అధ్యక్షతన బొజ్జా జయసేన మెమోరియల్ హాలు నందు జ రిగింది. ఈ సభలో సనాతన సాహితి, కవిసింహ పోకూరి కాశీపతి సాహిత్య పీఠంల ఆధ్వర్యంలో రెండు విశిష్ట గ్రంథాల ఆవిష్కరణ వేడుక జరిగిందిమొదటిది విశ్వకర్మ విశిష్ట గ్రంథం.. నాగరఖండం; రెండవది..శ్రీ సిద్ధాంతవు ప్రభాకరాచార్యులుగారు వ్రాసిన శతక సాహిత్యంలో మణిపూస ..కాళికాంబా సప్తశతి. రెండు గ్రంథాలను మహామహోపాధ్యాయ పెదపాటి నాగేశ్వరరావుగారు, ఆచార్య వులికొండ సుబ్బాచారి ఆవిష్కరించారు. మదురై కామరాజ్ యూనివర్సిటీకి యం.ఫిల్. పట్టం కోసం శ్రీ సిద్ధాంత ప్రభాకరాచారి సమర్పించిన పరిశోధన పత్రం వీర్రబహ్మేంద్రస్వామి విరచిత కాళికాంబ సప్తశతి గూర్చిన గ్రంథం శతక సాహిత్యంలో మణిపూస కాళికాంబ సప్తశతి మూడవ ప్రచురణ.. గ్రంథాలు ఆవిష్కరించారుఈ సమావేశంలో విశ్వకర్మను గురించి, విశ్వబ్రాహ్మ ఋల కర్తవ్యాలను వివరిస్తున్న ప్రాచీన గ్రంథం.. నాగర ఖండం గురించి సభాధ్యక్షత వహించిన గౌరీ శంకర్ విశిష్ట అతిథులు డా.పెదపాటి నాగేశ్వరరావు, ముంజంపల్లి వీర్రబహ్మేంద్రచార్య, నూతలపాటి వెంకటరత్నశర్మ, డా.కొల్లోజు కనకాచార్య, ఎట్టోజు లక్ష్మణాచార్య, ఆచార్య సుబ్బాచారిగారలు ప్రసంగించారు. కాళికాంబ సప్తశతి పద్య గ్రంథం గురించి, తన పరిశోధన గురించి శ్రీ సిద్ధాంత ప్రభాకర చారిగారు విపులంగా వివరించారు. సభలో శ్రీ చోడా సాంబశివరావుగారు వితరణ చేస్తున్న విశ్వకర్మ, 2024..నూతన సంవత్సర పంచాంగ కాలెండర్ కూడా ఆవిష్కరణ జరిగింది. సభలో డాక్టర్ పి.శంకర్రావు , పడకండ్ల వెంకటాచార్యులు, గోనుగుంట వీపూరయా చార్యులు, చోడా సాంబశివరావు, కొక్కొండ శంకరయ్య, గోపీనాథ్ ఆచార్య, వై. స్వరూప సాగర్, ఆర్ శివశంకరాచార్యగారు, కపిలవాయి అశోక్ బాబు, క్షీర సాగర్, వి.విద్యాసాగర్, పెంటా శ్రీనివాస్ దంపతులు తది తరులు పాల్గొన్నారు.అక్షర కూర్పరి డా.కోల్లోజు కనకాచార్యని, విశిష్ట అతిథులను, ద్రవ్యదాతలను, సభాపతిని గ్రంథ ప్రకాశకులు పి.చంద్ర ప్రకాశ రావు, గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు ఘనంగా సత్కరించారు. గ్రంథ ప్రకాశకులను శ్రీ ఎట్టోజు లక్ష్మణాచార్య సత్కరించారు. సభాసమన్వయాన్ని సంచాలకులు కె. శివానంద గారు, పూజా కార్యక్రమం శ్రీ గన్నోజు విఠలాచార్య, వందన సమర్పణ కోశాధికారి శ్రీ వులుగిళ్ళ రంగాచార్య జయప్రదంగా నిర్వహించారు.

## ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించాలి

### సిఎంఈ సదస్సులో వక్తలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జీవన విధానంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలను రక్షించేందుకు వైద్యులు ఆహారపు అలవాట్లపై ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించాలని ఫిజీషియన్స్ అసోసియేషన్ ఫర్ న్యూట్రిషన్ (పిఏఎన్) సదస్సులో డాక్టర్లు సూచించారు. బంజారా హిల్స్ లోని ఓ హోటల్లో పాన్ ఆధ్వర్యంలో వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాన్ మెడికల్ డైరెక్టర్ రెజీనా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్రీనాథ్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రత్యూష నేరెళ్ల, రాజేందర్, అమ్రిత, ప్రాప్తి లతో కలిసి మాట్లాడారు. ఆహార అలవాట్లు, కనీస శారీరక శ్రమ లేకపోవడంతో యుక్త వయసులోనే బిపి, షుగర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలను తేడా లేకుండా ప్రతి ఒక్కరు తీవ్రమైన ఒత్తిడికి గురి కావడం, జింక్ ఫుడ్ సేవించడం, వ్యాయామం లేకపోవడం పెను ప్రమాదానికి దారితీస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో వ్యాధుల బారిన పడకముందే ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వివిధ సామాజిక మాధ్యమాలలో ఎలాంటి శాస్త్రీయ పరిశోధన జరపకుండా ఆహారపు అలవాట్లపై వీడియోలు చేస్తున్నడంతో తికమక కు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి శాస్త్రీయ పరిశోధన జరిపి ఆహారపు అలవాట్లపై అంతర్జాతీయ స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ప్రాథమికంగా వైద్యులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించామని తెలిపారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా వైద్యులు పాల్గొన్నారు.

## జనరల్ బాడి సమావేశం విజయవంతం

### గాంధీపురా గంగ పుత్ర సంఘం అధ్యక్షుడు పి. లక్ష్మణ్



చార్మినార్, మేజర్ న్యూస్: గాంధీపురా గంగ పుత్ర సంఘం జనరల్ బాడి సమావేశం విజయవంతంగా జరిగిందని ఆసంఘం అధ్యక్షుడు పి. లక్ష్మణ్, సంఘం ముఖ్య కార్యదర్శి బండారి కిషోర్ కుమార్. వైస్ ప్రెసిడెంట్ సి.కిరణ్ కుమార్. కోశాధికారి ఎం.ధనరాజ్, యూత్ ప్రెసిడెంట్ కె. కృాఎష్ణమోహన్ తదితరులు ఓ ప్రకటనలో వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోని గాంధీపురా గంగ పుత్ర సంఘ భవనంలో జరిగిన ఈ జనరల్ బాడీ సమావేశంలో సంఘ అభివృాఎద్ధి, సంఘం విస్తరణ, తదితర అంశాను చర్చించినట్లు వారు వెల్లడించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరకి వారు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తి, చైతన్యం మున్ముందు కూడా కొనసాగించాలని వారు కోరారు.

## ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకంను ప్రారంభించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని లాంఛనంగా ఆదివారం గోల్కొండ కోట ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం కార్యక్రమాన్ని లాంఛనంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ పాల్గొని ఆర్టీసి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్సులోకి ఏమ్మెల్యే ఏక్కి మహిళా ప్రయాణికులకు జీరో టిక్కెట్టును అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ దండు అహల్యతోపాటు పార్టీ కార్పొరేటర్లు,పార్టీ నేతలు,ఆర్టీసి అధికారులు పాల్గొన్నారు.

# చట్టాలను ఉపయోగించుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- పన్ను ఎగవేతలు, కల్తీలు, ఆన్‌లైన్ మోసాల అంతం ప్రతి ఒక్కరి బాధ్యత
- హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ ఎఎస్ శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃచట్టాలను ఉపయోగించుకొని అవకాశాలన అందిపుచ్చుకోవాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మానవ హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకునే విధంగా తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారిగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. మావన హక్కులు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టము, బాల వివాహబూల చట్టము, బాల కార్మికుల వ్యవస్థ రద్దు చట్టము, బాలల హక్కుల పై ఈ సందర్భంగా డా. ఏ.ఎస్. శ్రీనివాస్ అవగాహన కల్పించారు. అవినీతి పెరిగితే పేదరికము అశాంతి, హింస, ఆర్థిక మందగమనము, నేర ప్రవృత్తి, ఆకలి చావులు, ఆర్థిక ఆసమానతలకు గురి అవుతామని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పన్ను ఎగవేత లు, ఆన్‌లైన్ మోసాలు, నిత్యావసర సరుకులలో కల్తీలు, సామాజిక ఆరోగ్యానికి పట్టిన తెగులుగా అవతరించాయని వీటి అంతానికి ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, బాధ్యత గల పౌరులు, ప్రైవేట్ సంస్థలు తమ వంతు కృషి చేయాలని వారికి అవగాహన కల్పించడం కోసం తెలంగాణ జిల్లాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని ఈ సదస్సులకు ముఖ్య అతిధులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బొడ్డపాటి దాసు హాజరవుతారని ఆయన తెలిపారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీనగర్ నుంచి మొదలు పెట్టామని ప్రతి ఒక్కరూ అవగాహన సదస్సులకు హాజరై చట్టాలపై అవగాహన చేసుకుంటారని డాక్టర్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆరె పద్మ, మల్లేశ్వరి, ఆకెళ్ల లక్ష్మీదుర్గ, అనిత, విఘ్నేశ్వరి, మేఘన, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : జగద్గిరిగుట్టలో నూతనంగా నిర్మించిన మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సంక్షేమం అభివృాఎద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. నియోజకవర్గంలో కుల భవనాల ఏర్పాటుకు వీలైన చోట భూమిని కేటాయిస్తూ రానున్న రోజుల్లో కూడా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు రషీద్ భాయ్, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్త, ప్రధాన కార్యదర్శి ఉప్పల చంద్రశేఖర్ గుప్త, అదనపు ప్రధాన కార్యదర్శి యెర్రం శ్రీనివాస్ గుప్త, కోశాధికారి ధారం సతీష్ గుప్త, కార్యక్రమ నిర్వాహకులు తేరాల శ్రీనివాస్ గుప్త, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్తా, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం గౌరవ చైర్మన్ కాచం కైలాసం గుప్త, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్త, ఉపాధ్యక్షులు నేతి శంకర్ గుప్త, కార్యదర్శి చిగుళ్లపల్లి లక్ష్మణరావు గుప్త, కోశాధికారి మహంకాళి సురేష్ గుప్త, వర్కింగ్ ప్రెసిడెంట్ యాద నరేందర్ గుప్త, గంజి స్వామి గుప్త, అంగడి సత్యనారాయణ గుప్త, లక్ష్మీ నరసయ్య గుప్త, శేర్విరాల కృాఎష్ణమూర్తి గుప్త, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**విద్యా కల్పన ఏకాంత్ గౌడ్**

కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరూ ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ విద్యా కల్పన ఏకాంత గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు (మహాలక్ష్మి పథకం) ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణం కార్యక్రమం లో పా విద్య కల్పన ఏకాంత్ గౌడ్ పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం చాలసంతోషంగా ఉందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని జగద్గిరిగుట్ట బస్ స్టాప్ లో మహాలక్ష్మి పథకం ఉచిత బస్ ప్రయాణం పై మహిళల స్పందన చాల బాగుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందన్నారు.



బేబి 'అక్షర' నృత్యం మనోహరం విజయమాధవి సేవా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బిర్లాసైన్స్ సెంటర్ (భాస్కర ఆడిటోరియం)లో గుండ్ల అక్షర(మూసాపేట ,ఆంజనేయనగర్) కూచిపూడినృత్యప్రదర్వన సమ్మోహనంగా సాగింది. డ్రీమ్ మాడ్యులర్ ఎండీ జి.ఎల్లారావు-శ్రీసుధ దంపతుల ముద్దల మోము 'అక్షర'.రాడ్‌క్లిఫ్ పాఠశాలలో అక్షర 5వ తరగతి చదువుతుంది. అక్షర నృత్యగురువు ప్రీతి. భాస్కర ఆడిటోరియంలో విజయమాధవి సంస్థ వ్యవస్థాపకులు నృత్యగురువు విజయమాధవి,విధిసాయిజ,నృత్యగురువు ఆర్.ప్రసన్నారాణి,స్నేహారాంచందర్‌లు అక్షరను అభినందించారు.
**-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**





# సందడిగా బ్రాహ్మణ కార్తీక వన సమారాధనలు

**వన సమారాధనలో చలన చిత్ర నటులు కృష్ణమూర్తి, కేదారి శంకర్, సారిపల్లి సతీష్, సుజాత, లక్ష్మీకల్యాణి, సునీత, శంకర శర్మ, మూర్తి తదితరులు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హైదర్నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం తృాఎతీయ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్షులు శంకర్, నర్సింహారావు, సుధాకర్ల నేతృాఎత్వంలో చేపట్టిన ఈ సమారాధనలో హైదర్నగర్, ప్రగతినగర్, ఆదిత్యనగర్, సమతనగర్, తులసీనగర్ , శ్రీనివాస్నగర్, మియాపూర్, చందానగర్ సహా పరిసర ప్రాంతాల నుంచి వెయ్యిమందికి పైగా బ్రాహ్మణ కుటుంబాలు హాజరయ్యాయి. ప్రముఖ చలన చిత్ర నటులు కృాఎష్ణమూర్తి, కేదారీ శంకర్ , సారిపల్లి సతీష్ ,, సుజాత, లక్ష్మి కల్యాణి, సునీతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనలు కుటుంబాల మధ్య సమిష్టి తత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో బ్రాహ్మణులు ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎస్ఎస్ చైర్మన్ చకిలం సుధాకర్, వెస్ట్ జోన్ అధ్యక్ష, కార్యదర్శులు రాఘవ, రమేష్, కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కరుణాకర్, భువనేశ్వరి, విజయ , వెంకట రమణి, కల్యాణీ, రాయపలు రాఘవ శర్మ, భవానీ, మియాపూర్ సంఘం ప్రతినిధులు పీఆర్కే మూర్తి, సోమయాజులు, రామడుగు కమల, మన్విత, శివ ,తెన్నీటి శ్రీనివాస్, రమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల నృాఎత్య ప్రదర్శనలు ఆతులను అలరించాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు.



# ఘనంగా ఆర్య వైశ్య సంఘం కార్తీక మాస వన భోజనాలు

**సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఆర్య వైశ్య సంఘం వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్య వైశ్య వన బోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఉదయం ఆలయంలో విశేష కార్యక్రమాలు, సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. అనంతరం వన బోజన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆర్య వైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం వనస్థలిపురం అధ్యక్షులు తడకమళ్ల విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆర్య వైశ్య సంఘం వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో కార్తీక వన బోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ సారి పెద్ద సంఖ్యలో ఆర్య వైశ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.

# సీపీఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి కణం రాజేంద్రన్ మృతి పట్ల సిపిఐ సంతాపం



కాప్రా, మేజర్‌న్యూస్ : సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు మరియు కేరళ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కామ్రేడ్ కణం రాజేందర్ కొచ్చిన్‌లో తీవ్రమైన గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో రాజేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ మాట్లాడుతూ కణం రాజేందర్ 1950, నవంబరు 10న కొట్టాయం జిల్లా కొట్టిక్కల్లో జన్మించారు. ఏఐవైఎఫ్ నేతగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయన,1969లో 19 ఏళ్ల వయస్సులో ఏఐవైఎఫ్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రెండేళ్ల తర్వాత సీపీఐ సభ్యత్వం పొందారు. ఈయన రెండుసార్లు కొట్టాయం జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. 1982, 1987లో వజూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కేరళ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్కు రాష్ట్ర కార్యదర్శిగా, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, కేఈడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడిగా, ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేశారని అన్నారు. రాజేందర్ చాలా ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకులన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వ ఏర్పాటులో కీలకమైన పాత్ర పోషించారని. వారి అకాల మరణం వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి,సీపీఐ కాప్రా కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సహదేవ్, జోషి,తదితరులు పాల్గొన్నారు.

# బృందావన్ మీడోస్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడుగా పి. శశికాంత్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మీడోస్ కాలనీ నూతన కమిటి ఎన్నిక జరిగింది. కాలనీ నూతన అధ్యక్షులు పి. శశికాంత్, ఉపాధ్యక్షులుగా టి. లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్. జగన్‌మోహన్‌చారి, జాయింట్ సెక్రటరీగా ఎం. రాజు, కోశాధికారిగా వి. వేణు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా డి. శివయ్య, గోపాలక్రిష్ణ, కె. ప్రభాకర్, ఎస్.వి. రమణ, ఎస్. సురేష్, యం. రఘుమారెడ్డి, జి. రాఘవేంద్రలు ఎన్నికచ్చారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పి. శశికాంత్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో కాలనీ వాసులు తమను నూతన కమిటి సభ్యులుగా ఎన్నుకున్నందుకు కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రతినిదులు, అధికారుల సహకారంతో కాలనీకి కావాల్సిన మౌలిక సదుపాయలు కల్పించే విధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

# మూసాపేటలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికల్లో మూసాపేట డివిజన్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, డివిజన్ అద్యక్షులు అంబటి శ్రీనివాస్ అధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు స్థానిక ప్రజలందరూ ఏకతాటిపై బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని అన్నారు. డివిజన్లో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సతీష్ గౌడ్ , నరసింహ యాదవ్, ముందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్, డివిజన్ అద్యక్షులు అంబటి శ్రీనివాస్ , ప్రభాకర్ గౌడ్, జిల్లా గోపాల్, తూము కొండల్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి కౌండిన్య (గౌడ) సేవా సమితి నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పి.గాంధీ, సుబ్బారావు, పి.మురళి కృష్ణ మోహన్, వి.వెంకటేశ్వరరావు, పి.విష్ణు మూర్తి, సుధాకర్ గౌడ్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో ఘనంగా అయ్యప్ప పడి పూజ



కాప్రా, మేజర్‌న్యూస్ : చర్లపల్లి రామాలయంలో అయ్యప్ప సేవా సమితి గురుస్వామి రుద్రగోని వెంకటేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో కేశవ్ గురుస్వామి 32వ మండల మహ పడి పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ఈసీనగర్ విజయ గణపతి దేవాలయం నుండి రామాలయం వరకు కర్పూర హారతితో ఊరేగింపు అనంతరం అభిషేకం, పడి హారతి కార్యక్రమం నిర్వహించారు.కడియాల జనార్దన్ అన్న దానం చేశారు.ఈ కార్యక్రమంలో స్వాములు డి నాథం, కె సురేశ్, ఎంనర్సింహచారి, బాబుగౌడ్,లక్ష్మణ్, రాంకోటి,నందు, నాయకులు రుద్రగోని రాంచందర్ గౌడ్,నాథం గౌడ్, రమేష్ బీరప్ప,గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీసులో చక్రి పురం కాలనీ వాసులు మర్యాదపూర్వక కలిసి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చక్రిపురం కాలనీ అధ్యక్షుడు మొగిలి రాఘవరెడ్డి.పద్రాన కార్యదర్శి కట్కూరి బుచ్చిరెడ్డి.ఉపాధ్యక్షులు డిఎం కొండారెడ్డి.ఎస్ అశోక్.కోశాధికారి అర్జున్ వరాల.సంయుక్త కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి.జి మురళి.మాన్సింగ్ బ్రహ్మం వెంకటేష్ గుప్తా వెంకట్ రెడ్డి.నజీర్ . వెంకటేష్.తదితరులు పాల్గొన్నారు..



మహిళలకు ఉన్న విలువను, అనేక సమస్యలను సహృదయంతో అర్థం చేసుకొని మహిళా శక్తికి ప్రతిరూపంగా ఉన్న సీతక్కని స్త్రీ శిశు శాఖా మంత్రిగా నియమించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహిళల పట్ల ఉన్న ప్రేమ అభిమానం బాధ్యతలకు నిలువెత్తు నిదర్శనం. ముఖ్యంగా తొలి సంతకం ఒక దివ్యంగా మహిళ రజినికి ఉద్యోగం ఇవ్వడం వల్ల యావత్ దివ్యంగులకు, నిరుద్యోగులకు ఒక భరోసా కలిగింది. ముఖ్యంగా దివ్యంగా మహిళలకు, చక్రాల కుర్చీకి పరిమితమైన వారికి ప్రత్యేక అవసరాలు, ఇబ్బందులు ఉంటాయి. ఈ శాఖా కార్పొరేషన్ దివ్యంగా మహిళకు కేటాయిస్తే న్యాయం జరుగుతుంది. 2016 చట్టం ప్రకారం ప్రభుత్వంలో ఉన్న ప్రతి కార్పొరేషన్ లో ఒక నామినేటెడ్ అవకాశం కల్పించాలి. దివ్యంగుల శాఖను స్వతంత్రంగా బలోపేతం చేయాలి. దివ్యంగులు తమ పాలనలో తలెత్తుకొని ఆత్మ విశ్వాసంతో బ్రతకాలి. డా.పద్మావతి ఒక కళాకారిణిగా, మహిళగా, సమాజ సేవకురాలుగా మూడు సార్లు రాష్టపత్రి పురస్కారాలు అందుకున్నాను. కళా రంగంలో డాక్టరేట్ పొందారు పద్మా వతి కానీ తన శ్రమకు తగిన స్థానం దక్కలేదు. అయినా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ రాకతో కొత్త ఆశలు చిగు రించాయని పద్మావతి పేర్కొన్నారు **/ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# కార్పోరేటర్ మొద్దులచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బృందావన్ మీడోస్ కాలనీ కమిటీ సభ్యులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మీడోస్ కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పోరేటర్‌కు వివరించ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ అతి త్వరలోనే ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు శశికాంత్, ఉపాధ్యక్షులు లింగారెడ్డి, జనరల్ సెక్రటరీ జగన్మోహన్‌చారి, జాయింట్ సెక్రటరీ రాజు, ట్రెజరర్ వేణు, సభ్యులు శివ, గోపాలక్రిష్ణ, ప్రభాకర్, రమణ, సురేష్, రఘుమారెడ్డి, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.



## గౌలిగూడలోని సెంట్రల్ గురుద్వారాలో ఘనంగా లడివార్ సాంతియా శిక్షణ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దక్షిణ భారతదేశంలోనే మొట్ట మొదటిసారి గురుగ్రంథ సాహెబ్ పఠనానికి సంబంధించిన "లడివార్ సాంతియా"(ఏలాంటి తప్పులు లేకుండా పఠించడమేగా కాకుండా కీర్తించడం)వంటి శిక్షణ కార్యక్రమం ఆదివారం గౌలిగూడలోని సెంట్రల్ గురుద్వారాలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 33 మంది విద్యార్థులు తమ శిక్షణను పూర్తి చేసుకున్నారు. తకథ్ హుజుర్ సాహెబ్ నాందెడ్‌కు చెందిన సిఖ్ హెడ్ గ్రంథి సాహెబ్ కాశ్మీరి సింగ్,నాందేడ్ లంగర్ సాహెబ్‌కు చెందిన సంత్ బాబా బల్వీందర్ సింగ్‌జీ వారి చేతులమీదుగా శిక్షణకు సంబంధించిన ప్రశంసా పత్రాలు,సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞాని హర్నిల్‌సింగ్ మాట్లాడుతూ నాలుగేళ్ళ క్రితం లడివార్ సాంథియా శిక్షణ కార్యక్రమానిఇ్న నిర్వహించాలని ప్రతిజ్ఞను పూనినట్లు,నేడు ఆ శిక్షణ ఎంతో విజయవంతం అయిందన్నారు. సెంట్రల్ గురుద్వారా అధ్యక్షులు ఇందర్‌సింగ్ ప్రసంగిస్తూ మహాపురుషులు,సంత్‌ల కృపతో దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ శిక్షణ కార్యక్రమం తమ గురుద్వారాలో నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ శిక్ష ణార్థులుఉ ఆది గురు శ్రీగురు గ్రంథ సాహెబ్ కీర్తిని మరింత ప్రజ్వలింపజేస్తారన్నట్లు తమ అశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు గురుద్వారాలో సిక్కు సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించడమే కాకుండా గురు గ్రంథ సాహెబ్ పఠనం జరిగింది. పురస్కార కార్యక్రమం ముగిసిన తర్వాత తకథ్ హుజుర్ సాహెబ్ నాందేడ్‌కు చెందిన సిఖ్ హెడ్ గ్రంథి సాహెబ్ కాశ్మీర్‌సింగ్,నాందేడ్ లంగర్ సాహెబ్‌కు చెందిన సంత్ బాబా బల్వీందర్‌సింగ్‌జీల నేతృత్వంలోని సంథ్‌లు ఆశీర్వచనం పలికారు. చివరగా హారతి కార్యక్రమం జరిగింది.

### అభిమాన నాయకుడి గెలుపు.... అభిమానుల మొక్కులు చెల్లింపు



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా నాయకుడు, విద్యావంతుడు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుతూ బాలయ్య నగర్ వాసులు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి మొక్కులు మొక్కుకున్నారు. అయితే డిసెంబర్ 3న వెలువడిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద హ్యాట్రిక్ విజయం సాధించగా ఆదివారం బాలయ్య నగర్ వాసులు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి తమ మొక్కులు చెల్లించుకునేందుకు కుత్బుల్లాపూర్ నుంచి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ పాదయాత్రలో ఇ. పార్వతి, నాగేష్, సిహెచ్. సాయిలు, గంగయ్య, హనుమంతు, శ్యాంసుందర్, జి. సాయిలు, చిన్న, లక్ష్మి, సుజాత, దుర్గ, సంగమ్మ, రేణుక, కవిత, గణేష్, ఆంజనేయులు, కుమార్, రాజు, శ్రీకాంత్, రిషి, శేఖర్, రవి, రుక్కమ్మ, డి. రాజు, ఈ. నాగరాజ్ లతోపాటు దాదాపు 35 మంది పాల్గొన్నారు.




## ఉచిత ప్రాయాణంలో వికలాంగులకు సైతం అవకాశం కల్పిస్తే భాగుంటుంది

**- మాగంటి గోపీనాథ్**



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రభుత్వం అమలుపరుస్తున్న మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రాయాణం పథకంలో వికలాంగులకు సైతం అవకాశం కల్పిస్తే భాగుంటుందని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా ఆదివారం ఎర్రగడ్డలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుచాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , నజీర్, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావును సత్కరించిన ఘీసులాల్ జైన్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కింగ్‌కోఠిలోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో తెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు డా. ఘీసులాల్ ప్రత్యేకంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావును శాలువాకప్పి ఘనంగా సత్కిరించి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓంప్రకాష్ అగర్వాల్,మానిక్‌చంద్ గుప్తా,సంజయ్ జైన్, అర్విందకుమార్,అర్విండ్ భాంగ్డియా తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంకింద గతంలోనున్న రూ.5లక్షలను కొత్త ప్రభుత్వం రూ.10లక్షల మేరకు పెంచినందునకుగాను ఆదివారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ తమ పార్టీ కార్పొరేటర్లు, పార్టీ నేలలతోకల్సి రాజీవ్ ఆరోగ్యశ్రీ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ మండల తహసిల్దార్ దండు ఆహాల్యతోపాటు పార్టీ కార్పొరేటర్లు,పార్టీ నేతలు,ఆసుపత్రి డాక్టర్ల బృందం సిబ్బంది పాల్గొన్నారు.



అంబరపేట ఎమ్మెల్యే కాలేరు వేంకటేశ్ జన్మదినం సందర్భంగా అంబరపేట సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు ఆదివారం ఎమ్మెల్యే ను కలసి శుభాకాంక్షలు తెలిపారు



అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కె పి హెచ్ బి యాదవ సంఘం వారి 17వ కార్తీక మాస వనభోజన మహోత్సవానికి హాజరై,2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్,ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ చైర్ పర్సన్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ .ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు..

# మూడు రోజులలో రెండు పథకాల అమలుకు శ్రీకారం

## • సీఎన్‌రెడ్డి • ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారమవుతాయని హామీ



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. అధికారం చేపట్టిన మూడు రోజులలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి అలాగే చేయుత గ్యాంరెంటీలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అలాగే ఆరు గ్యారెంటీల్లో ఒకటైన రాజీవ్ ఆరోగ్యశ్రీ 10లక్షల బీమా పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంఛనంగా ప్రారంభించారు. ఈ మేరకు శ్రీరాంనగర్‌లోని ప్రభుత్వ హాసుపత్రిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సీఎన్.రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పథకాలను ప్రారంభించిన అనంతరం ఉచిత ప్రయాణ సౌకర్యం, 10 లక్షల వైద్య సహాయం పథకాలకు ఉన్న విశేషాలను మహిళలకు, ఆశావర్కర్లకు వివరించి సద్వినియోగపరు చుకోవాలని సూచించారు. ఆశావర్కర్లు తమ సమస్యలను తెలుపగా సీఎన్.రెడ్డి మాట్లాడుతూ దొరల పాలనను ప్రాలదోలి ప్రజా పాలన చేపట్టనున్న కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారాం ఈ ఆరు గ్యారెంటీలలో ఉన్నాయి. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలకు కూడా త్వరలో పరిష్కారం అభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు అడువయ్య, ఇక్బాల్, లక్ష్మణ్, మన్సూర్, శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, సాబెర్, ముబిన్, షరీఫ్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ఏడుగురు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హాష్ ఆయిల్‌ను అధిక ధరకు తెలిసిన వారికి అమ్ముతున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి,వారివద్దనుంచి హాషిష్ ఆయిల్,చెరస్,వెహికల్,మొబైల్‌లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. నికితా పంత్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....గోల్కొండ సెవెన్ టూంబ్స్‌కు చెందిన సయ్యద్ ముజఫర్ అలీ (26),టోలిచౌకి సబ్జా కాలనీకి చెందిన అబుబాకర్ బిన్ అబ్దుల్ అజీజ్ (23),టోలిచౌకి లిమ్రా హోటల్‌కు చెందిన మహ్మద్ ఖాసీం (35),సోమాజీగూడలోని యశోద ఆసుపత్రి సమీపంలో నివసించే సయ్యద్ ముర్తుజా అలీ హుస్సేన్(34),మణికొండకు చెందిన ముబాషీర్ ఖాన్ (28),మాదాపూర్‌లోని అయ్యప్ప సోసైటీ స్వాతి హైస్కూల్ ప్రాంతంలో నివసించే నితిన్ గౌడ్ (22),గుడిమల్కాపూర్ విశాల్ మార్ట్ ప్రాంతంలో నివసించే టి. పూనం కుమారి కౌర్ (27)లుకల్సి అక్రమంగా డబ్బులు సంపాదించేందుకు ఓ పథకాన్ని రచించారు. వీరితోపాటు టోలిచౌకిలోని అరుణ కాలనీకి చెందిన జీషన్ నవీద్,టోలిచౌకిలోని సమతా కాలనీకి చెందిన సయ్యద్ అన్వరుల్లా హుస్సేన్‌లు పరారీలో ఉన్నారు. వీరంతాయు కల్సి తక్కువ ధరకు హాష్ ఆయిల్,చెరాస్‌లను కొనుగోలుచేసి,వాటిని తమకు తెలిసిన అధిక ధరకు అమ్ముతూ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఈనెల 9వ తేదిన తమ పోలీసులు వలపన్ని ఈ ముఠాలోగల



ఏడుగురుని అరెస్టుచేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని,నిందితులనుంచి హాష్ ఆయిల్,చెరాస్,ఓ ద్విచక్రవాహనంతోపాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం నిందితులను ఫిలింనగర్ పోలీసులకు అప్పగించడం జరిగిందని డి.సి.పి. నికితా పంత్ తెలిపారు. ఈ దాడి కేసులో వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఖలీల్ పాష,ఎస్.ఐ.లు షేఖ్ కవిఉద్దీన్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## జంట నగరంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ-మహాలక్ష్మి పథకానికి శ్రీకారంచుట్టిన గ్రేటర్ మేయర్- నగర ఎమ్మెల్యేలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సహాయం రూ.10లక్షలకు పెంచడం, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకుగాను ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంను ఆదివారం హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంబంధిత ఏమ్మెల్యేలు లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ మోతే శోభ,ఆర్డీవోలతోపాటు మండల తహసిల్దార్లు,కార్పొరేటర్లు,డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి,ఆసుపత్రి సూపరింటెండెంట్లు,డాక్టర్లు,ఆర్టీసి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.









## ఇండ్ల తాళాలను పగులగొట్టి చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి తాళాలను పగులగొట్టి చోరీకి పాల్పడిన ఓ నిందితుడిని సౌత్–ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టుచేసి,అతని వద్దనుంచి సుమారు 3,15,000ల విలువైన బంగారు అభరణాలు,రెండు ద్విచక్రవాహ నాలు, ఓ వివో ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. ఏ.వి.ఆర్. నర్సింహారావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ...సంతోష్‌నగర్ మోయిన్‌బాగ్‌కు చెందిన ఫిర్దోష్ బేగం ఈనెల5వ తేదిన ఇంటికి తాళంవేసి, ఆసిఫ్‌నగర్‌లోని జీర్రా ప్రాంతంలో నివసిస్తున్న తన చెల్లెలి ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో,ఆమెను చూసేందుకు ఇంటికి వెళ్ళింది. బాధితురాలు మరుసటి రోజు ఇంటికిరాగా, ఇంట్లోని బీరువాను నకిలీ తాళాలతో తెరిచి,బీరువాలోఉన్న నెక్లెస్,లాచా,గోల్డ్ చైన్,గోల్డ్ రింగ్,కొంత నగదు చోరికి గురికావడంతో, వెంటనే సంతోష్‌నగర్




పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన స్థానిక పోలీసులు కేసు నమోదుచేసుకున్నారు. ఈ కేసును సౌత్–ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహకారంతో చోరి జరిగిన స్థలాన్ని పూర్తిగా పరిశీలించి,సి.సి.కెమెరాల ఆధారంతో నిందితుడి ఆచూకిని తెలుసుకునేందుకు తమ ధర్యాప్తును వేగవంతం చేశారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు సంతోష్‌నగర్ ప్రాంతంలో నవాబ్‌సాహబ్‌కుంటకు చెందిన హిల్ కాలనీకి చెందిన మహ్మద్ ఆరీఫ్ (37) రాత్రి చోరికి పాల్పడిన నిందితుడు అనుమానస్పదంగా తిరుగుతుండగా, తమ పోలీసులు నిఘావేసి పట్టుకుని, అతనివద్దనుంచి బంగారు అభరణాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని, విచారణ నిమిత్తం సంతోష్‌న గర్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. నర్సింహారావు తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ సైదాబాబు, ఎస్.ఐ.లు పి. సాయిరాం,సి. రాఘవేంద్రరెడ్డి, కానిస్టేబుళ్ళు నయీమ్ ఖాన్, ఆర్. విజయ్ రాజ్‌తోపాటు సంతోష్‌నగర్ పోలీసులు పాల్గొన్నారు.

## కోలన్ నరసింహా రెడ్డి జన్మదిన వేడుకలు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా. కోలన్ (లీడర్) నరసింహా రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కోలన్ నరసింహ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని వేదపండితులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ★జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ శ్రేణులు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కోలన్ లీడర్ నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా తెలుగుదేశం ఐటీ ప్రొఫెషనల్, నిజాంపేట్ ప్రగతినగర్ టిడిపి కార్యకర్తలు, శేరిలింగంపల్లి తెలుగుదేశం పార్టీ అభిమానులు, కేపీహెచ్బీ, బాలాజీ కాలనీ అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి అభిమానులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం ప్రతి సోమవారం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఏన్నికల కోడ్ కారణంగా ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని తాత్కలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. ఇకనుంచి ప్రతి సోమవారం




ఉదయం 10.30 గంటలనుంచి మధ్యాహ్నం 1.00 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఏన్నికల ప్రక్రియ ముగిసిపోవడంవల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని డిసెంబర్,11వ తేదిన అనగా సోమవారంనుంచి ప్రజా వాణి కార్యక్రమాన్ని ఇకనుంచి ప్రతి వారు సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ఆహ్లాద భరితంగా కెన్నడి గ్లోబల్ స్కూల్ 19వ వార్షికోత్సవ వేడుకలు







నిజాంపేట్ మేజర్ న్యూస్ : కెన్నడి గ్లోబల్ స్కూల్ లో ఆదివారం సాయంత్రం ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థిని విద్యార్థుల 19వ వార్షికోత్సవ జష్న్ సంబరాలు మిన్నంటాయి. ఈ వేడుకలకు స్కూల్ చైర్మన్ ఎస్ జమలారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి పాజిటివ్ సైకాలజిస్ట్ ఇంటర్నేషనల్ హాస్పిటల్ స్పీకర్ - హ్యాపీనెస్ వుమన్ ప్రొఫెసర్ జి సి కవిత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. డైరెక్టర్ డాక్టర్ బి సుధాకర్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి భట్ లు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇతర జీవరాసులతో పోల్చి చూసుకుంటే మానవ జన్మ అత్యంత ఉత్తమమైనదని, ఆలోచనత్మకంగా మంచి చెడులను గుర్తించి జీవించగలిగే సామర్థ్యం మానవునికి మాత్రమే కలదన్నారు. ప్రణాళికాబద్ధంగా ఆలోచిస్తూ క్రమశిక్షణ అవలంబిస్తూ, మన జీవితంలోని ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ, ఉల్లాసభరితంగా జీవించడం విద్యార్థులకు నేర్పాలన్నారు. ఈ ఆధునిక యుగంలో విద్యతో పాటు నైతిక విలువలు, సంస్కారం, కష్ట సుఖాలను భరించే మానసిక ధైర్యాన్ని పెంపొందేటట్లు చూడడం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మీదనే ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులే భారతదేశ భవిష్యత్తు అని, వారి విద్యార్థి జీవితంలో వారికి అందించిన విలువలపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, దయ, ధైర్యం, వినయం నీతి నిజాయితీ చిత్తశుద్ధి కష్టపడి పనిచేయడం కలుపుగోలుతనం పెంపొందింపచేయాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో వారి సమస్యలను వారు ధైర్యంగా ఎదుర్కొని ఆనందంగా జీవించగలరని తెలియజేశారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయ బృంద సహకారంతో విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందింప చేస్తున్నామని, వారిని ప్రోత్సహిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు విలువైన బహుమతులు అందజేసి అభినందించారు. తరువాత ఉల్లాసవంతమైన జీవనం అనే భావనతో సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపులు ఆకట్టుకున్నాయి.

# హ్యాట్రిక్ విజయం ఎమ్మెల్యే మాధవరంకు శుభాకాంక్షలు

## అల్లాపూర్ బీఆర్ఎస్ యూత్ ప్రసిడెంట్ దేవరింటి మస్తాన్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ ప్రసిడెంట్ దేవరింటి మస్తాన్‌రెడ్డి, వారి బృందం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్తాన్‌రెడ్డితో పాటు జి.రవీందర్ ముదిరాజ్, పీతల అంకమ్మరావు, పి.సంజీవరావు, పి.వీరాస్వామి, బి.రాజారెడ్డి, భాస్కరాచారి, ఆదినారాయణ, ఎస్.సతీష్ రెడ్డి, శర్మ, కె.భాను, పి.దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు

## మోతీనగర్‌లో ఘనంగా విజయోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ నేతృత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మోతి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన విజయవోత్సవ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరణ చేసి పీజేఆర్, అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితంగా ప్రయాణం సందర్భంగా సోనియాగాంధీ ఫోటోకు పాలాభిషేకం చేయడం జరిగిందిక. ఈ సందర్భంగా బండి రమేష్ కేక్ కట్ చేసి వారు మాట్లాడుతూ తెలంగాణలో యువ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలను అమల్లోకి తీసుకుని వచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ బాబా, రాజశేఖర్ రెడ్డి, భాక్రి, రహీం, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వబ్రాహ్మణ వన సమారాధన

## ముఖ్య అతిథిగా చైర్మన్ తోలేటి





ఎన్ టి ఆర్ జిల్లా, మేజర్ న్యూస్ :- తిరువూరు పట్టణ మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు పట్టణంలో గల స్థానిక రాజుపేట శ్రీరస్తు కళ్యాణ మండపం పక్కన గల బొడ్డు మల్లిఖార్జున రావు మామిడి తోటలో వన సమారాధన జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున సుమారు 1500 మంది విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు. ఉదయం ఉసిరి చెట్టు దగ్గర విశేష పూజలు, నీటి కొలనులో అరటి దొప్పల్లో దీపాలు అలంకరణ, శివలింగార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొని స్వామివారి పుజాలో పాల్గొని అట పాటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం శ్రీకాంత్ ప్రసంగిస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మన విశ్వబ్రాహ్మణులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయటానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొట్టమొదటి సారిగా మన కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, చేతి వృత్తి చేసుకునే మన వారికి యాబై సంవత్సరాల వయసు నిండిన వారికి నెల వారి ఫెంఛన్ వచ్చే విధంగా త్వరలో జగన్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. శ్రీకాంత్ ప్రసంగిస్తు విశ్వబ్రాహ్మణులకు ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారు అన్నారు. శ్రీ విశ్వకర్మ జయంతి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా చేసింది వై ఎస్ జగన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చామర్తి రాంబాబు, పమ్మి బ్రహ్మచారి, అర్ అర్ కె చారి, రమేష్ మాష్టారు, రామడుగు శ్రీను, తిరుమణి రామకృష్ణ, రామడుగు వాసు శర్మ, ఏలేశ్వరపు కుమార్ రాజా, కూరెళ్ళ సత్యనారాయణ, అలేటి రాము, భార్గవ్ నాలుగు మండలాల అద్యక్ష కార్యదర్శి కార్యవర్గ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓంకార్‌నగర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని సాగర్ రహదారి ఓంకార్‌నగర్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన ఆర్టీసి బస్సు కారును ఢీకొట్టింది. దీంతో కారు యజమాని స్వల్ప గాయలకు గురయ్యాడు. కారు తీవ్రంగా దెబ్బతిన్నది. సంఘటనకు సంబంధించి దేవరకొండ నుంచి నగరానికి వస్తున్న టిఎస్‌ఆర్టీసి బస్సు టిఎస్ 05 యుడి 5903 బస్సు అతివేగంగా వచ్చి ముందు వెలుతున్న కారు నెంబర్ టిఎస్ 07 జిడి 7553 ను ఢీకొట్టడంతో కారులో ఉన్న సత్యనారాయణ స్వల్ప గాయాలకు గురయ్యాడు. కారు వెనుక భాగం తీవ్రంగా దెబ్బతిన్నదని బాధితుడు వాపోయాడు. ఆర్టీసి డ్రైవర్ అజాగ్రత్త అతి వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.